క్లుప్తంగా

వాల్మీకి విగ్రహానికి పూజలు



విగ్రహానికి పూలమాల వేస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సంఘం నాయకులు, సభ్యులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని వాల్మీకి మహర్షి విగ్రహంతోపాటు శాంతినగర్ పార్కులోని భక్తకన్నప్ప విగ్రహానికి వాల్మీకులు ఆదివారం పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సంఘం నాయకులు, వాల్మీకి బోయ ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ సాధన కమిటీ నాయకులు మల్కన్న, ఎన్‌టీ సిద్దప్ప, నాగరాజు, శ్రీనివాసులు, కావలి రవి, మల్లికార్జున, ఈశ్వర్, నాగయ్య, తిప్పేస్వామి, మహేష్, శేఖర్, ముత్తయ్య, పవన్, రఘు, వెంకటేశులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట



వాల్మీకి విగ్రహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంకు కూడలి వద్ద వాల్మీకులు నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని పార్టీలకతీతంగా తరలివచ్చి ఆదివారం ప్రారంభించారు. కుందుర్పి, కర్ణాటకలోని కొత్తకోట వాల్మీకుల కుల దైవం జయచంద్ర, కర్ణాటక కోన ఆశ్రమ పీఠాధిపతులు సంజీవ్‌కుమార్ వాల్మీకి విగ్రహాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వాల్మీకి నాయకులు బీసీ తిమ్మప్ప,పెద్ద ఓబులేసు, సర్పంచ్ రామూర్తి, కుందుర్పి మండల వాల్మీకులు పాల్గొన్నారు.

ఉమ్రాయాత్ర కిట్ల పంపిణీ

రాయదుర్గంటౌన్: రాయదుర్గం నుంచి ఈ నెల 10న పవిత్ర మక్కా, మదీన ఉమ్రాయాత్రకు 32 మంది వెళ్లనున్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం అంజుమన్ కాంప్లెక్స్‌లో హరమైన్ ఇంటర్నేషనల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో యాత్రికులకు కిట్లను అందజేశారు. నిర్వాహకులు బళ్లారి సయ్యద్ ఉస్మాన్ ఖాద్రి, సయ్యద్ దర్వేష్ ఖాద్రి, స్థానిక ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైపుల్లా, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు సర్ఫాస్, మహమ్మద్ షఫీ పాల్గొన్నారు.

'ఆదర్శ' ప్రవేశాలకు డిమాండ్

రాయదుర్గంటౌన్: ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో (ఏపీ మోడల్ స్కూల్) 2025–26 విద్యాసంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులకు స్పందన లభించింది. గత నెల మార్చి 31న ఆన్‌లైన్ దరఖాస్తుకు గడువు ముగిసింది. ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 20న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 6వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోనే రాయదుర్గం మోడల్ స్కూల్ ప్రవేశాలకు అత్యధికంగా 414 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, తర్వాతి స్థానంలో గుత్తి మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు 403 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. మూడో స్థానంలో తాడిపత్రి మోడల్ స్కూల్‌కు 291, పామిడిలో 250, కళ్యాణదుర్గంలో 207, గార్లదిన్నెలో 193, రాప్తాడులో 132, పుట్లూరు మోడల్ స్కూల్‌లో 122, శెట్టూరులో 111, కణేకల్లులో 110, విడపనకల్లులో 106, యాడికి మోడల్ స్కూల్‌లో 92, ఉరవకొండలో 84, యల్లనూరులో 82, వజ్రకరూరులో 61 దరఖాస్తులు స్వీకరించారు.

వైఎస్ జగన్ పర్యటన విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి

వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావ త్‌దేవి, చాబాల సర్పంచు మల్లెల జగదీష్ తదితరులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 8న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలంలో పర్యటించనున్నట్లు తెలిపారు.

రేపు హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు

కూడేరు: జిల్లా కేంద్రం అనంతపురంలో ఈ నెల 8న రైతు సంఘం ఆధ్వర్యంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఐ అనుబంధ రైతు సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం కూడేరులో రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. రైతు సంఘం నేతలు రమణ, మలరాయుడు, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎస్ఐగా బాలకృష్ణ

కళ్యాణదుర్గం: కంబదూరు ఎక్సైజ్ ఎస్ఐగా బాలకృష్ణను నియమిస్తూ ఆశాఖ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బాలకృష్ణకు ఎస్ఐగా పదోన్నతి కల్పిస్తూ కంబదూరు ఎక్సైజ్ ఎస్ఐగా బదిలీ చేశారు. ఎస్ఐ సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

కమనీయం..సీతారాముల కల్యాణం

- ఊరూరా శ్రీరామనవమి వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు



రాయదుర్గం: నగరేశ్వరస్వామి ఆలయంలో పూజలందుకున్న సీతారామస్వామి



భూపసముద్రంలో రథంలో ఊరేగుతున్న సీతారాములు



రాయదుర్గం: వేదికపై కొలువుదీరిన సీతా రాముడు



రాయదుర్గం: ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెట్టు



రాయదుర్గం: సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న జంబుకేశ్వరుడు



ఉద్దేహాళ్‌లో సీతారాముల విగ్రహాలకు పూజలు నిర్వహించిన దృశ్యం



రాయదుర్గం: పూజలందుకుంటున్న పట్టాభి సీతారాములు



కణేకల్లులో శ్రీరాముని విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఊరూరా సీతారాముల కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. ఆదివారం శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. రాయదుర్గంలోని కొండమీద వెలసిన సీతారామస్వామి ఆలయంలో శోభాయమానంగా వేడుకలు జరిగాయి. సాంప్రదాయ పద్ధతిలో స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివ, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. బళ్లారి రోడ్డులో వెలసిన రామాలయంలోనూ ప్రత్యేక పూజలు జరిగాయి. మురడి ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పండగ సందర్భంగా ఆయాల్లో పూజలు చేశారు.

వైభవంగా నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లిలో నాలుగు రోజులుగా బయలు ఆంజనేయస్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. నూతన ఆలయంతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకగా సాగింది. స్థానిక నాయకుడు హనుమంతరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. సుమారు పది వేల మందికి పైగా అన్నదానం చేశారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణం కనిపించింది.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మెట్టు..

ధ్వజస్తంభ ప్రతిష్టాపనకువైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీతా,రాముడి కల్యాణాన్ని తిలకించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, నాయ కులు బండి రామకృష్ణారెడ్డి, మురడి పద్మనాభరెడ్డి, హనుమాపురం శ్రీరామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాగిరెడ్డి, నాగలాపురం అంజిరెడ్డి, గొడిశెలపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై ఊరేగిన జంబుకేశ్వరుడు

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వరస్వామి ఆదివారం రాత్రి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయంలో ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట చేశారు. రాత్రి 7.30 గంటల నుంచి స్వామి సూర్యప్రభ వాహనం కోట వీధుల మీదుగా వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు, శాంతినగర్ బొ బ్రాయి వరకు ఊరేగించారు. సోమవారం సింహవాహనోత్సవం జరుగుతుందని ఈఓ కె.నరసింహారెడ్డి తెలిపారు.

రాయదుర్గంలోని కోదండరామస్వామి ఆలయం, ఆంజనేయస్వామి, నగేశ్వరస్వామి ఆలయం, కొండపై వెలసిన కోదండరామ స్వామి ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఎల్లమ్మకొండపై వెలసిన పట్టాభిసీతారాముల ఆలయంలో పూజలు జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు దబ్బడి మంజునాథ, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్ మొక్కులు తీర్చుకున్నారు.

కనుల పండువగా కల్యాణోత్సవం

- కణేకల్లు మండలంలో వేడుకలు ఆదివారం ఘనంగా జరిపించారు. కణేకల్లు రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాలు, నాగేపల్లి, పెనకలపాడు ఆంజనేయస్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణం జరిపించారు. అనంతరం అన్నిచోట్లా అన్నదానం చేశారు. కణేకల్లులో శ్రీరాముడి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. షిర్డీసాయిబాబా విగ్రహాన్ని ఊరేగించారు.
- గుమ్మఘట్ట మండలంలోని భూపసముద్రం,గొల్లపల్లి,75 వీరాపురం గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించిన రథంలో కొలువుదీర్చి ఊరేగించారు. రథం ముందు యువకులు నందికోళ్లతో ఉత్సాహంగా నృత్యం చేశారు. గ్రామస్తులు అన్నదానం చేశారు.
- బొమ్మనహాళ్ మండలంలోని బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, శ్రీరంగాపురం క్యాంప్, నేమకల్లు, ఎల్‌బీ నగర్, శ్రీదరఘట్ట, కురువల్లి, నేమకల్లు ఆంజనేయ స్వామి ఆలయాల్లో వేడుకలు జరిగాయి. నేమకల్లులో శ్రీరాముల విగ్రహాన్ని పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం స్వామి విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి ఊరేగించారు. అనంతరం అన్నదానం చేశారు.

పట్టాభిరాముడికి కల్యాణం

- కళ్యాణదుర్గం మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కళ్యాణదుర్గంలోని పట్టాభిరామ స్వామి ఆలయం, సాయిబాబా ఆలయం, బోరంపల్లి, దురదకుంట తోపాటు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. దురదకుంటలో మార్కెట్ యార్డు నూతన చైర్‌పర్సన్ బోయ లక్ష్మిదేవి దంపతులు నూతన పట్టువస్త్రాలు సమర్పించారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్దిలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. అనంతరం సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు మొక్కులు తీర్చుకొని పానకం సేవించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఒంటిమిద్ది, కురాకులతోట, దేవాదులకొండలో శ్రీరామనవమి వేడుకలు జరిపించారు.

- శెట్టూరు మండలంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా రామనామం మార్మోగింది. కనుకూరు, తిప్పనపల్లి, యాకటకల్లు గ్రామాల్లో నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనుకూరులో ఉదయం సీతారాములును ఊరేగించారు. సాయంత్రం రామలింగేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది.
- బ్రహ్మసముద్రం మండలంలోని గుండిగానిపల్లి, పాబ్బర్లపల్లి, ముద్దలాపురం , గుడిపల్లి, భైరసముద్రం, పాలవెంకటాపురం గ్రామాల్లో నవమి వేడుకలు ఆదివారం నిర్వహించారు. పాలవెంకటాపురంలో సీతారామాంజనేయ స్వామి ఆలయంలో కల్యాణోత్సవం జరిపించారు. ఉత్సవ మూర్తులను పల్లకీలో ఊరేగించి, పట్టువస్త్రాలు సమర్పించారు.



దురదకుంటలో రాములోరు



నక్కలపల్లిలో అన్నదానం



వజ్రకరూరులో సీతారాములస్వామి మూలవిరాట్



పందికుంటలో సీతారాములు

నేత్రపర్వంగా ఆంజనేయస్వామి రథోత్సవం

ఉరవకొండ: రామనామ స్మరణతో సీతారామ, ఆంజనేయస్వామి ఆలయాలు మార్మోగాయి. సీతమ్మ సమేత శ్రీరాముడి కల్యాణోత్సవం తిలకించడానికి వేలాదిగా భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఉరవకొండలోని ఇంద్రానగర్‌లో ఉన్న ఆంజనేయస్వామి, పార్కు ఆంజనేయస్వామి, నాల్గో వార్డు, లత్తవరంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో కల్యాణోత్సవం జరిపించారు. పార్కు ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రథోత్సవం నేత్రపర్వంగా సాగింది.

తగ్గుపర్తిలో సీతారామస్వామి ఉత్సవం

- బెళుగుప్ప మండల పరిధిలోని తగ్గుపర్తిలో సీతారామస్వామి ఉత్సవాన్ని ఆదివారం కనుల పండువుగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989–90 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు సీతారాములస్వామికి మంగళసూత్రాలు అందించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయస్వామికి దబ్బర వెంకటస్వామి జ్ఞాపకార్థం వెండి కిరీటాలు అందించారు.
- కూడేరులోని కోదండ రామాలయం, కరుట్లపల్లి, ముద్దలాపురంలోని రామాలయాల్లో ఆదివారం సీతారాముల కల్యాణోత్సవం కమనీయంగా జరిపించారు. ఆలయాల్లో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.
- బెళుగుప్ప మండలంలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిపారు. నక్కలపల్లి సీతారామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిపించారు. బెళుగుప్ప, ఆవులెన్న, తగ్గుపర్తి, గుండ్లపల్లి, రామసాగరం, నరసాపురం , దుద్దేకుంట, జీడిపల్లి, రమనేపల్లి, శీర్పి, వెంకటాద్రిపల్లి, హనిమరెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని రామాలయాల్లో కల్యాణోత్సవాలు జరిపించారు. భక్తులకు మజ్జిగ, మంచి నీరు, పానకం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అంగరంగ వైభవంగా సీతారాముల స్వామి రథోత్సవం

- వజ్రకరూరు మండలంలోని పందికుంట, రాగులపాడు, గడేహోతూరు, ధర్మపురి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం సీతారాముల స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం మడుగుతేరు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం సీతారాముల ఉత్సవం ఊరేగింపుగా తీసుకొచ్చి రథంపై ఉంచారు. రథం కింద గుమ్మడి కాయలు ఉంచి జై శ్రీరామ్ అంటూ రథాన్ని ముందుకు లాగారు. స్థానిక స్వామి వారి ఆలయంనుంచి రథాన్ని కొంత దూరం ముందుకు లాగి తిరిగి యాథాస్థానా నికి చేర్చారు. భక్తులు రథంపై పండ్లు విసిరి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక సర్పంచు ఉమామహేశ్వరి, ఉత్సవ కమిటీ సభ్యులు దొడ్డి శ్రీనివాసులు, వెంకట్రామిరెడ్డి, బోయకిష్ట, వెంకటేష్, చర్మాల సుంకన్న, ఆలయ ఈఓ అంగదాల కృష్ణయ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక బలిజవీధిలోని సీతారాముల ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలు అందించారు. ఆదివారం రాత్రి సీతారాముల గ్రామోత్సవం నిర్వహించారు. రాగులపాడు, పందికుంట, ధర్మపురి, గూళ్యపాళ్యం తదితర గ్రామాల్లో కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.



కూడేరులో సీతారాములకు కల్యాణం జరిపిస్తున్న పురోహితులు



తగ్గుపర్తిలో సీతారామస్వామి ప్రభోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు



ఒంటిమిద్దిలో ప్రత్యేక అలంకరణలో సీతారాములు



బ్రహ్మసముద్రంలో ప్రత్యేక అలంకరణలో సీతారామాంజనేయస్వామి



కళ్యాణదుర్గంలో అలంకరణలో సీతారాములు



ఉరవకొండ: అలంకరణలో కోదండరామస్వామి



ఉరవకొండ: ఇంద్రానగర్‌లో సీతారాముల కల్యాణోత్సవం



కనుకూరులోని రామలింగేశ్వరస్వామి రథోత్సవం



ఉరవకొండ పార్కు ఆంజనేయస్వామి రథోత్సవం సాగుతున్న దృశ్యం



వజ్రకరూరు మండలం రాగులపాడులో సీతారామస్వామి రథోత్సవం

'మాజీ ఎంపీపై విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదు'



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్ (కంబదూరు): మాజీ ఎంపీ తలారి రంగయ్యపైన విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కంబదూరు మండల మాజీ ఎంపీపీ భర్త ములకనూరు గోవిందును వైఎస్సార్‌సీపీ నాయకులు హెచ్చరించారు. ఆదివారం కంబదూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల జరిగిన కంబదూరు మండల ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలను అధికార పార్టీ నేతలు ప్రలోభ పెట్టలేదని గోవింద్ చేసిన వాక్యాలను వైఎస్సార్‌సీపీ నాయకులు తప్పుపట్టారు. టీడీపీ నాయకులతో చేతులు కలిపి వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలను ప్రలోభ పెట్టేందుకు రూ.లక్షలు అధికార పార్టీ నాయకులతో తీసుకుంది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీకి నమ్మకద్రోహం చేసిన నీకు.. మాజీ ఎంపీ తలారి రంగయ్యను విమర్శించే హక్కులేదన్నారు. ఇంకోసారి రంగయ్యపై విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. అనంతరం ఎంపీటీసీలు మాట్లాడుతూ ఎంపీపీ ఎన్నిక విషయంలో తమను అధికార పార్టీ నాయకులు ప్రలోభ పెట్టింది నిజమేనని మీడియా ముందు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ హనుమంతురాయుడు, టౌన్ కన్వీనర్ వెంకటప్ప, మండల బూత్ కమిటీ కన్వీనర్ భీమేష్, ఎంపీటీసీలు ఈరన్న, ఎంపీటీసీ భర్తలు మీసేవ కుమార్, మారెన్న, కోఆప్షన్ సభ్యులు పయాజ్, కిరణ్ ఆర్టీఐ విభాగం దాదు, మైనార్టీ విభాగం, నాయకులు బేల్దారి హనుమంతురాయు డు, ఒంటారెడ్డి పల్లి వెంకటేష్, ఒంటారెడ్డిపల్లి హనుమంతురాయుడు, రామస్వామి, రవి, మారుతి పాల్గొన్నారు.


కణేకల్లుకు వైకుంఠ రథం



వైకుంఠ రథానికి పూజలు చేయిస్తున్న దృశ్యం

కణేకల్లు: కణేకల్లుకు వైకుంఠ రథం వచ్చేసింది. విశ్రాంత ఉద్యోగులు, రిటైర్డ్ తహసీల్దార్ పి.బాలకృష్ణ, టీ.శేషారెడ్డితోపాటు పలువురు పెద్దలకు వైకుంఠ రథం చేయించాలన్న ఆలోచన వచ్చింది. కణేకల్లుతోపాటు పక్కనున్న గ్రామాలవారి సహకారంతో వైకుంఠ రథ నిర్మాణానికి అంకుర్పారణ చేశారు. రథం ఆదివారం కణేకల్లుకు వచ్చింది. చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయం వద్ద గ్రామపెద్దలు పూజలు నిర్వహించి ప్రారంభించారు. వైకుంఠ రథం నిర్మాణం కోసం ఇప్పటి వరకు ప్రజలు రూ.21 లక్షలు చందాలు రాయగా... రూ.16.80 లక్షలు వసూలైనట్లు వైకుంఠ రథం కమిటీ అధ్యక్షుడు పి.బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు వై.చంద్రమోహన్‌రెడ్డి, కోశాధికారి టీ.శేషారెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి (గాంధీ)లు తెలిపారు. గ్రామపెద్దలు పాటిల్ నాగిరెడ్డి, రాఘవేంద్రగుప్తా, జి.సత్యనారాయణరెడ్డి, మారెంపల్లి రామన్న, ఆదిసుద్దురు చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌గుప్తా, కృష్ణారెడ్డి, సుబ్రమణ్యంశెట్టి పాల్గొన్నారు.

నేటి నుంచి చౌడేశ్వరీదేవి ఉత్సవాలు



ముస్తాబైన చౌడేశ్వరి

రాయదుర్గం: మల్లాపురంలో సోమవారం నుంచి చౌడేశ్వరిదేవి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మధ్యాహ్న 3 గంటలకు గంగపూజ చేయనున్నారు. మంగళవారం అమ్మవారి అభిషేకం, పుష్పాలంకరణ, సుప్రతభాతసేవ అనంతరం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. బుధవారం ఆలయంలో అమ్మ దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటా రూ.30 నుంచి రూ.50 వేలకు పైగా ఖర్చు చేయనున్నారు. దీంతో సుమారు రూ.3 నుంచి రూ.4 కోట్లు పండుగ కోసం గ్రామస్తులు వెచ్చించనున్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణశాఖ శాంతినగర్‌లోని బీజేపీ కార్యాలయంలో 45వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం జరుపుకున్నారు. బీజేపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ సీనియర్ నాయకుడు అంభోజీరావు, అసెంబ్లీ కన్వీనర్ హిరోజీరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వసుంధర మాట్లాడారు. బీజేపీ నాయకులు శివశంకర్, ప్రకాష్, శ్రీధర్ పాల్గొన్నారు.